RNI-TELTEL/2017/72695

శుభ

# తెలంగాణ

4 అక్టోబర్ 2022

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :217

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.




## తెలంగాణకు రూ.3,800 కోట్ల భారీ జరిమానా

**వ్యర్థాల నిర్వహణలో విఫలమయ్యారన్న ఎన్జీటీ**

**మార్గదర్శకాలు, తీర్పులు అమలు చేయడంలేదని అసంతృప్తి**

**రెండు నెలల్లో జరిమానా చెల్లించాలని ఆదేశం**

**కిందటివారం మూడు రాష్ట్రాలపై జరిమానా వడ్డన**

**హైదరాబాద :** వ్యర్థాల నిర్వహణలో మార్గదర్శకా లు పాటించకపోవడం, తీర్పులు అమ లు చేయకపోవడం వంటి కారణా లతో నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) తెలంగాణ ప్రభుత్వానికి రూ.3,800 కోట్ల భారీ జరిమానా వడ్డించింది. మున్సిపాలిటీల్లో పారిశుద్ధ వ్యవహారాల నిర్వహణ సరిగాలేదంటూ 1996లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైం ది. పర్యావరణ సురక్ష అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన ఈ పిటిషన్ ను సుప్రీంకోర్టు తద నంతర కాలంలో ఎన్జీటీకి బదిలీ చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల తో ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిన ఎన్జీటీ అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు నోటీసులు పంపింది. తెలంగాణ సీఎస్ సోమేశ్ కుమార్ కు కూడా నోటీసులు పంపగా, ఆయన ఇచ్చిన వివరణ పట్ల ఎన్జీటీ అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే వేల కోట్ల భారీ జరిమానా విధించింది. రెండు నెలల్లో ఈ జరిమానా మొత్తాన్ని ప్రత్యేక ఖాతాలో జమ చేయాలని ట్రైబ్యునల్ ఆదేశించింది. అంతేకాదు, వ్యర్థాల నిర్వహణకు చర్యలు చేపట్టాలని, వాటికి సంబంధించిన పురోగతిని తమకు నివేదించాలని కూడా తన ఆదేశాల్లో పేర్కొంది. ఇదే అంశంలో గత కొన్ని వారాల్లో ఎన్జీటీ పలు రాష్ట్రాలకు భారీ జరిమానాలు విధించింది. వ్యర్థ పదార్థాల నిర్వహణ విధానాల అమలులో విఫలమయ్యారంటూ మహారాష్ట్రకు రూ.12 వేల కోట్లు, పశ్చిమ బెంగాల్ కు రూ.3,500 కోట్లు, రాజస్థాన్ కు రూ.3 వేల కోట్లు, పంజాబ్ కు రూ.2,080 కోట్ల జరిమానా విధించింది.

## 5వ తేదీన టీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ మీటింగ్



**హైదరాబాద్ :**తెలంగాణ భవన్ లో దసరా నాడు (అక్టోబర్ 05) ఉదయం 11 గంటలకు తలపెట్టిన టీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ మీటింగ్ యధావిధిగా జరగుతుందని పార్టీ అధినేత సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల నోటిఫికేషన్ నేపథ్యంలో దాని ప్రభావం, దసరా నాటి టీఆర్ఎస్ సర్వసభ్య సమావేశం పైన ఉండదని, సభ్యులు అనుమానాలకు గురికావద్దని అన్నారు. ముందుగా ప్రకటించినట్టే అక్టోబర్ 05 వ తేదీన ఉదయం 11 గంటలకు తెలంగాణ భవన్ లో పార్టీ సర్వసభ్య సమావేశం కొనసాగుతుందని సీఎం కేసీఆర్ పునరుద్ఘాటించారు. అందరూ నిర్దేశిత సమయంలోపే హాజరుకావాలన్నారు.

## బండి సంజయ్ ఐదో విడత పాదయాత్ర వాయిదా

- మునుగోడు ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల
- ఉప ఎన్నికపై ఫోకస్ చేయనున్న బండి సంజయ్



**హైదరాబాద్** మునుగోడు ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. నవంబర్ 3న ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. మరోవైపు, తెలంగాణలో బీజేపీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే క్రమంలో బండి సంజయ్ పాదయాత్రను చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర నాలుగు విడతలను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే.

వివరాలు 2లో..

# ఎల్బీ స్టేడియంలో సద్దుల బతుకమ్మ సంబరాలు..



**హైదరాబాద్:** ఎల్బీ స్టేడియంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గౌరీ పూజలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, మేయర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. బతుకమ్మలు, కళాకారుల ప్రదర్శనలతో ట్యాంక్‌బండ్‌కు ర్యాలీగా వెళ్లారు. ఈ ర్యాలీలో మహిళలు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకల్లో తొమ్మిదో రోజు, చివరి రోజు అయిన ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి- సోమవారం) నాడు 'సద్దుల బతుకమ్మ' లేదా 'పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధిస్తారు.. పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తారు. సద్దులను నైవేద్యం పెట్టి, పూజలు చేస్తారు. అనంతరం రాత్రి వరకూ ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు.



## ఏపీలో టీడీపీని టార్గెట్ చేసిన కేసీఆర్

**హైదరాబాద్ :** సీఎం కేసీఆర్ ఏపీలో టీడీపీని టార్గెట్ చేశారా?.. జాతీయ పార్టీ పెట్టాక ఏపీలో టీడీపీ నేతలను తనవైపు తిప్పుకోవాలనుకుంటున్నారా? అంటే ఔననే వాదనలు వినిపిస్తున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, కడప జిల్లాలపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. కొత్త పార్టీ కోసం ఏపీ టీడీపీ నేతలకు కేసీఆర్ గాలం వేస్తున్నట్లు వార్తలు

వివరాలు 2లో..

## గొర్రెల పంపిణీకి రూ. 93.76 కోట్లు



గొర్రెల పంపిణీ పథకాన్ని నగదు బదిలీకి మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2వేల యూనిట్లు, నల్గొండ జిల్లాలో 5వేల 600 యూనిట్లకు ఇది వర్తించనుంది. ఈ మేరకు మొత్తం 7 వేల 600 మంది లబ్దిదారులకు సంబంధించిన 93 కోట్ల 76 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ ఖాతాలో వేసింది. అయితే మునుగోడు ఉప ఎన్నిక కోసమే రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ స్కీంను నగదు బదిలీకి మార్చిందని విమర్శలు వస్తున్నాయి. అందుకే కేవలం 2 జిల్లాలకు మాత్రమే వర్తించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ప్రతిపక్షనేతలు అంటున్నారు. ఇక మునుగోడు ఉప

వివరాలు 2లో..

## మునుగోడు ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల..

### అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్!

- ఈ నెల 7న విడుదల కానున్న నోటిఫికేషన్
- నవంబర్ 3న పోలింగ్
- నవంబర్ 6న కౌంటింగ్

వివరాలు 2లో..




**హైదరాబాద్ :** తెలంగాణ రా జకీయ వాతావరణం మరోసారి వేడెక్కిం ది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అ త్యంత ప్రతిష్ఠాత్మ కమైన మునుగోడు అసెంబ్లీ నియో జక వర్గానికి సంబం ధించిన ఉప ఎన్నిక కు షెడ్యూల్ విడు దలయింది. కేం ద్ర ఎన్నికల సం ఘం దీనికి సం బంధించిన ప్రకటన ను విడుదల చేసింది. దేశంలోని



## నాకు ఈడీ నోటీసులు కొత్తేం కాదు..

**హైదరాబాద్ :** బీజేపీ, కేంద్ర ప్రభుత్వంపై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొనకుండా చేసేందుకు బీజేపీ ఈడీ నోటీసులు ఇప్పించిందని ఆరోపించారు. రాష్ట్రంలో నిజాయితీగా పని చేసే నేతలకు ఈడీ

వివరాలు 2లో..

## నడ్డా వచ్చి అడ్డా వేసినా గులాబీదే విజయం



- మునుగోడు ఉప ఎన్నికకు టీఆర్ఎస్ సిద్ధంగా ఉంది
- బీజేపీకి మునుగోడు ప్రజలు బుద్ధి చెపుతారు
- కేసీఆర్ ను ఓడించడం ఎవరి వల్ల కాదు

**హైదరాబాద్ :** మునుగోడు ఉప ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, అన్ని పార్టీలు విజయమే లక్ష్యంగా పలు వ్యూహాలను రచిస్తూ ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ... మునుగోడు ఉప ఎన్నికకు టీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని చెప్పారు. టీఆర్ఎస్

వివరాలు 2లో..

## టీఆర్ఎస్ నేతల్లో అవినీతి పెరిగిపోయింది.. మావోయిస్టులు 10 నిమిషాల్లో చంపేసి పోతారు: గోనె ప్రకాశ్ రావు

- ఎంపీటీసీల నుంచి మంత్రుల వరకు అవినీతిలో కూరుకుపోయారు
- అందుకే టీఆర్ఎస్ నేతలకు మావోయిస్టుల హెచ్చరికలు మొదలయ్యాయి
- నేతల అవినీతి గురించి తెలిసినా కేసీఆర్ చర్యలు తీసుకోవడం లేదు



టీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ మాజీ ఛైర్మన్ గోనె ప్రకాశ్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో ఎంపీటీసీల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు అవినీతిలో కూరుకుపోయారని ఆయన అన్నారు. అందుకే టీఆర్ఎస్ నేతలకు మావోయిస్టుల హెచ్చరికలు మొదలయ్యాయని చెప్పారు. టీఆర్ఎస్ నేతలు దోపిడీని ఆపేయాలని... లేకపోతే రానున్న రోజుల్లో మావోయిస్టులు వస్తారని... పది నిమిషాల్లో అందరినీ చంపేసి పోతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్నలు చాలా సీరియస్ గా ఉన్నారని... వారు తలచుకుంటే పది నిమిషాల్లో పని కానిచ్చేసి రాష్ట్ర బోర్డర్ దాటి వెళ్లిపోతారని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రుల అవినీతి ముఖ్యమంత్రి కేసీఆర్ కు తెలుసని... అయినప్పటికీ ఆయన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక మంత్రి బావ రూ. 8 కోట్ల విలువైన ప్రాపర్టీని ఆక్రమించారని... అయితే అతనిపై చర్యలు లేవని చెప్పారు. టీఆర్ఎస్ నేతల అరాచకాలు చూస్తుంటే తనకే వారిని చంపేయాలని అనిపిస్తోందని అన్నారు. కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## తనను మహేశ్ బాబులా ఉన్నావన్న గంగవ్వ వ్యాఖ్యలపై... కేటీఆర్ స్పందన!

- కరీంనగర్ కళోత్సవాల ముగింపు సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు
- మహేశ్ బాబు ఫీలవుతారన్న కేటీఆర్
- గంగవ్వా కళ్లు టెస్ట్ చేయించుకో అంటూ ఛలోక్తి



కరీంనగర్ లో జరిగిన కరీంనగర్ కళోత్సవాల ముగింపు వేడుకలకు మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా బిగ్ బాస్ ఫేం గంగవ్వ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు నవ్వులు పూయించాయి. వేదికపై గంగవ్వను ప్రత్యేకంగా దగ్గరకు తీసుకుని ఆయన సరదా వ్యాఖ్యలు చేశారు. తాను మహేశ్ బాబులా ఉన్నానని గంగవ్వ చెప్పిందని... ఈ మాట ఆయన వింటే ఫీల్ అవుతారని చమత్కరించారు. గంగవ్వా ఎందుకైనా మంచిది ఒకసారి కళ్లు టెస్ట్ చేయించుకో అని వ్యాఖ్యానించారు. దీంతో అక్కడున్నఅందరూ నవ్వుల్లో మునిగిపోయారు. ఆ తర్వాత ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... గ్రామీణ ప్రాంతానికి చెందిన గంగవ్వ తన ప్రతిభా పాటవాలతో మంచి గుర్తింపును తెచ్చుకున్నారని ప్రశంసించారు.

## తెలంగాణ వచ్చాక 9మెడికల్ కాలేజీలు వచ్చాయి.. హరీశ్ రావు



తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా వచ్చాక 9మెడికల్ కాలేజీలు వచ్చాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ%ఆా% ఏడేళ్లలో 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఒక్క ఏడాదే 8మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణలో మెడికల్ కాలేజీల సంఖ్య 17కు చేరిందన్నారు. ఒక్కో మెడికల్ కాలేజీకి సీఎం కేసీఆర్ రూ.510కోట్లు కేటాయించారన్నారు. 8 మెడికల్ కాలేజీల్లో 1200 సీట్లు ప్రారంభం కాబోతున్నాయన్నారు. తెలంగాణలో ఎంబీబీఎస్ సీట్లు పెరిగాయన్నారు. భవిష్యత్ లో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కానుందన్నారు. తెలంగాణకు కేంద్రం మెడికల్ కాలేజీలు మంజూరు చేయట్లేదన్నారు.

## గొర్రెల పంపిణీకి రూ. 93.76 కోట్లు

-మొదటి పేజి తరువాయి

ఎన్నికకు నవంబర్ 3వ తేదీన పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ అక్టోబర్ 14. నామినేషన్లను 15వ తేదీన పరిశీలించనున్నారు.నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అక్టోబర్ 17. నవంబర్ 3వ తేదీన ఎన్నికలు నిర్వహించి, 6న ఫలితాలను వెల్లడించనున్నారు.

# నాకు ఈడీ నోటీసులు కొత్తేం కాదు..

-మొదటి పేజి తరువాయి

నోటీసులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతలైన షబ్బీర్ అలీ, గీతారెడ్డి, సుదర్శన్ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, గాలి అనిల్ కు నోటీసులు ఇచ్చి వేధిస్తున్నారని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక నడిపించడానికి కాంగ్రెస్ నాయకులు చందాలు ఇవ్వడమే పాపమా..? అని ప్రశ్నించారు.

రాహుల్ గాంధీ పాదయాత్రకు రక్షణ కల్పించకుండా, అడ్డుకోవడానికి కేంద్రం కుట్రలు పన్నుతోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు ఈడీ నోటీసులు ఇప్పించి.. బీజేపీలో చేర్చుకునేలా కుట్రలు చేస్తోందని ఆరోపించారు. తమ అనుబంధ సంఘాలను పక్కనపెట్టి దర్యాప్తు సంస్థలను బీజేపీ వాడుకుంటోందని చెప్పారు. ఈడీ కేసులతో సోనియా, రాహుల్ గాంధీని వేధించాలని చూశారని చెప్పారు. ఈడీ అంటే బీజేపీ ఎలక్షన్ డిపార్ట్ మెంట్ లా మారిందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలోకి రాబోతున్న సందర్భంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు నోటీసులు ఇచ్చారంటూ మండిపడ్డారు. ప్రస్తుతం బీజేపీ పార్టీ ఖాతాలో రూ.5వేల కోట్ల వరకూ ఉన్నాయని, ఇంత డబ్బు ఎలా వచ్చిందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీకి చందాలు ఇచ్చిన నాయకుల్లో ఒక్కరికైనా ఈడీ నోటీసులు ఇచ్చారా..? అని ప్రశ్నించారు. దేశంలో ఉన్న ఏ రాజకీయ పార్టీకి రానన్ని చందాలు ఒక బీజేపీకే ఎలా వచ్చాయన్నారు. అధికారిక లెక్కలే ఇలా ఉంటే.. అనధికార లెక్కల ప్రకారం ఎన్ని వేల కోట్లు వచ్చి ఉంటాయి..? అని అన్నారు. రాష్ట్రానికి వస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ సీనియర్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారు గానీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను కాళేశ్వరం నిర్మాణంపై ఆధారాలతో ఫిర్యాదు చేసినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిపై చర్యలు తీసుకోవాలని మొరపెట్టుకున్నా ఇప్పటి వరకూ తీసుకోలేదన్నారు. టీఆర్ఎస్ పార్టీ రిజిస్ట్రేషన్ ను రద్దు చేసే అవకాశం ఉన్నా.. కేంద్రం పట్టించుకోవడం లేదని చెప్పారు. టీఆర్ఎస్ ఖాతాలో రూ.865 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. పార్టీ ఆఫీస్ ల పేరుతో మరో వెయ్యి కోట్లు, హైదరాబాద్, ఢిల్లీలో పార్టీ కార్యాలయాలకు స్థలాలు ఎలా వచ్చాయన్నారు. కేసీఆర్, నరేంద్ర మోడీ మధ్య అవగాహన ఉండడం వల్లే ఢిల్లీలో టీఆర్ఎస్ పార్టీ ఆఫీసుకు స్థలం కేటాయించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకుంటున్న నాయకులను బీజేపీ భయపెడుతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. తనను చూసి కాంగ్రెస్ లోకి రావాలని ఆసక్తి చూపిస్తున్న వారిని రానీయడం లేదన్నారు. 'కల్వకుంట్ల కుటుంబం'పై బీజేపీకి ఎందుకంత ప్రేమ..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ లేకుండా చేయాలని టీఆర్ఎస్, బీజేపీ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం మంచి పద్ధతి కాదని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనిమిదేళ్లలో తనపై 120 కేసులు పెట్టించారని, జైలుకు కూడా పంపించారని తెలిపారు. న్యాయస్థానంలో అన్నీ ఎదుర్కొని ఇక్కడకు వచ్చామన్నారు. తనకు ఈడీ నోటీసులు కొత్తేమి కాదని, వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటానని అన్నారు. రాష్ట్రంలో దోపిడీకి పాల్పడుతున్న టీఆర్ఎస్ ను వదిలేసి కాంగ్రెస్ పై ఎందుకు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ కు చెందిన ఐదుగురు నేతలు నేషనల్ హెరాల్డ్ పత్రికకు కోటి రూపాయల చందా ఇస్తే.. వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డ కేసీఆర్ ను ఎందుకు వదిలేస్తున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. 'కాంగ్రెస్ లేకుండా చేస్తామని మా పార్టీలోని క్రియాశీలక నాయకుడికి బీజేపీ నేతలు చెప్పారు. దేశంలోని, రాష్ట్రంలోని సీనియర్ నేతలకు, పీసీసీ చీఫ్ రేవంత్ కు కూడా ఈడీ నోటీసులు తప్పవని చెప్పారు' అని వ్యాఖ్యానించారు. మునుగోడు ఉప ఎన్నికను ఎదుర్కొంటామన్నారు. అందరికంటే ముందే అభ్యర్థిని పెట్టి, ప్రచారం చేస్తున్నామని చెప్పారు. 'మునుగోడులో కొనుగోలు, అమ్మకాలే జరుగుతున్నాయి. మేము ఆడ బిడ్డకు సీటు ఇచ్చాం. తెలంగాణలో గుణాత్మక మార్పు తీసుకురావాలంటే మునుగోడులో కాంగ్రెస్ ను గెలిపించండి. మునుగోడు ఆడబిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వండి' అని అన్నారు. %ఔఔఖీ% గేమ్ లా కేసీఆర్, మోడీ డ్రామా ఉందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రిని చేయడానికే కేసీఆర్ నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ కలిసిన నేతలంతా యూపీఏ భాగస్వామ్యానికి చెందిన నాయకులని, తమతో కూడా వారు అన్ని విషయాలు మాట్లాడారని చెప్పారు. యూపీఏను చీల్చడానికే కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. జాతీయ స్థాయిలో ఏపీ సీఎం వైఎస్ జగన్, %వీ×వీ% అధినేత అసదుద్దీన్ ను ఎందుకు కలుపుకోవడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రతీ చర్య.. బీజేపీకి పరోక్షంగా మద్దతు ఇవ్వడానికే అని చెప్పారు. మోడీని ఓడించాలనుకుంటే.. బీజేపీ భాగస్వామ్య పక్షాలను కేసీఆర్ బయటకు తీసుకురావాలన్నారు. మోడీ సూచనలతో కేసీఆర్ వ్యవహరిస్తున్నారని, అందుకే ఆయనపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఛార్జ్ షీట్ ఫైల్ చేయడం లేదని చెప్పారు. ఈఎస్ఐ కుంభకోణంపై ఇప్పటి వరకు కేసీఆర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

## ఏపీలో టీడీపీని టార్గెట్ చేసిన కేసీఆర్

-మొదటి పేజి తరువాయి

వస్తున్నాయి. గతంలో తనతో కలిసి పనిచేసిన పలువురు నేతలకు కేసీఆర్ నుంచి పిలుపువచ్చినట్లు చెబుతున్నారు. ఏపీలో కొప్పుల, వెలమ సామాజికవర్గం నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. తన కొత్త పార్టీలో చేరాల్సిందిగా కేసీఆర్ ఆహ్వానాలు పంపారని ప్రచారం జరుగుతోంది. రాజకీయాలకు దూరంగా ఉన్న నేతలతో కేసీఆర్ మంతనాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్‌తో కేసీఆర్ భేటీ అయ్యారు. కేసీఆర్ వ్యూహం చూస్తుంటే.. ఏపీ సర్కార్‌పై హరీష్‌రావు వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమేనని అనుమానం కలుగుతోంది. కేసీఆర్ జాతీయ పార్టీ లాంఛనమే. ఇప్పటికే పార్టీ పేరు-ఎజెండాపై క్లారిటీకి వచ్చారు. తెలంగాణకే పరిమితమైన టీఆర్ఎస్ దసరా తర్వాత జాతీయ పార్టీగా అవతరించబోతోంది. జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే..ఒక పార్టీ జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చివరగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ లేదా అసెంబ్లీ స్థానాల్లో నాలుగు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల్లో అభ్యర్థులు పోటీ చేయాలి. ఎన్నికల్లో పోలై చెల్లిన ఓట్లలో ఆరు శాతం ఓట్లు రాబట్టుకోవాలి. దీనితోపాటు ఏదైనా ఒక రాష్ట్రం లేదా రాష్ట్రాల నుంచి కనీసం నలుగురు అభ్యర్థులు ఎంపీలుగా గెలవాలి. కనీసం నాలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీగా గుర్తింపు పొందాలనే నిబంధన ఉంది. గత సాధారణ ఎన్నికల్లో లోక్‌సభలోని మొత్తం సీట్లలో కనీసం రెండు శాతం సీట్లను గెలుచుకోవాలి. ఆ గెలుపొందిన అభ్యర్థులు మూడు రాష్ట్రాల నుంచి ఎన్నికై ఉండాలి. అందువల్ల పక్క రాష్ట్రాలైనా ఏపీ, కర్నాటకపై కేసీఆర్ దృష్టి సారించినట్లు చెబుతున్నారు. ప్రత్యేకంగా ఏపీపై కేసీఆర్ ఫోకస్ పెట్టారని చెబుతున్నారు. ఏపీలో కూడా కేసీఆర్‌కు ఓట్లు పడుతాయనే ధీమాతో ఉన్నారు. గతంలో కేసీఆర్, టీడీపీలో ఉన్నప్పుడు ఆయనతో సన్నిహితంగా మెలిగిన వారిని ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరగుతోంది. ఆ మధ్య ఆయన ఏపీలో పర్యటించినప్పుడు విశాఖలో కేసీఆర్‌కు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు కట్టారు. అలాగే కేసీఆర్ సామాజికవర్గం ఉత్తరాంధ్రలో బలంగా ఉంది. కుల సమీకరణలు కలిసివచ్చే అవకాశం ఉందని కేసీఆర్ భావిస్తున్నారు. అయితే కొందరు ఈ వాదనను కొట్టిపారేస్తున్నారు. అభిమానం ఉన్నంత మాత్రమే ఓట్లు పడవని హెచ్చరిస్తున్నారు.

## మునుగోడు ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల..

-మొదటి పేజి తరువాయి

పలు రాష్ట్రాల ఉప ఎన్నికలతో పాటు మునుగోడుకు కూడా షెడ్యూల్ ని సీఈసీ వెలువరించింది.

**మునుగోడు ఉపఎన్నిక షెడ్యూల్ ఇదే:**

నోటిఫికేషన్ విడుదలయ్యే తేదీ : ఈ నెల 7
నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ : ఈ నెల 14
నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ : ఈ నెల 17
పోలింగ్ జరిగే తేదీ : నవంబర్ 3
కౌంటింగ్ జరిగే తేదీ : నవంబర్ 6

కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడంతో మునుగోడుకు ఉప ఎన్నిక వచ్చింది. కాంగ్రెస్ కు గుడ్ బై చెప్పిన కోమటిరెడ్డి... కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సమక్షంలో బీజేపీలో చేరారు. ఇప్పుడు ఈ ఉప ఎన్నికలో బీజేపీ తరపున కోమటిరెడ్డి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పాల్వాయి స్రవంతి రెడ్డి బరిలోకి దిగనున్నారు. టీఆర్ఎస్ అభ్యర్థిని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంకా ప్రకటించలేదు. ఈ సాయంత్రంలోగా తమ అభ్యర్థిని కేసీఆర్ ప్రకటించే అవకాశం ఉంది.

జాతీయ రాజకీయాల్లోకి కేసీఆర్ వెళ్తున్న నేపథ్యంలో... టీఆర్ఎస్ పార్టీకి ఈ ఉప ఎన్నిక అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారింది. మరోవైపు... ఇటీవలి కాలంలో మంచి ఊపు మీద ఉన్న బీజేపీ... ఈ ఉప ఎన్నికలో సైతం సత్తా చాటాలనే పట్టుదలతో ఉంది. ఎలాగైనా గెలిచి పునర్వైభవాన్ని తెచ్చుకోవాలనే కృత నిశ్చయంతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ఉంది. ఈ నేపథ్యంలో... మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో వేడిని అమాంతం పెంచబోతుంది.

### నడ్డా వచ్చి అడ్డా వేసినా

## గులాబీదే విజయం

-మొదటి పేజి తరువాయి

అభ్యర్థి ఘన విజయం సాధించబోతున్నారని జోస్యం చెప్పారు. నిత్యావసరాల ధరలు పెంచి, రైతులకు మీటర్లు పెడుతున్న బీజేపీకి బుద్ధి చెప్పేందుకు మునుగోడు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్న కేసీఆర్ ను ఓడించడం ఎవరి వల్ల కాదని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి దేశ ప్రజలందరూ చర్చించుకుంటున్నారని జగదీశ్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో ఉన్న పథకాలను తమకు కూడా అందించాలని ప్రధాని మోదీని అడుగుతున్నారని తెలిపారు. సరికొత్త అభివృద్ధి నమూనాతో వస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నిన్నటి కేసీఆర్ సమావేశాన్ని చూసిన తర్వాత మోదీ అమిత్ షాలకు నిద్రపట్టలేదని... అందుకే ఈరోజు మునుగోడు ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేశారని ఎద్దేవా చేశారు.

## బండి సంజయ్ ఐదో విడత పాదయాత్ర వాయిదా

-మొదటి పేజి తరువాయి

మరోవైపు ఈ నెల 15 నుంచి ఐదో విడత పాదయాత్రను చేపట్టాలని బండి సంజయ్ భావించారు. అయితే మునుగోడు ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల కావడంతో ఆయన పాదయాత్రను వాయిదా వేసుకున్నారు. బీజేపీ తరపున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బరిలోకి దిగుతున్నారు. టీఆర్ఎస్ పార్టీ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. ఉప ఎన్నిక నేపథ్యంలో, రేపటి నుంచి బీజేపీ కీలక నేతలందరూ మునుగోడులో మకాం వేయబోతున్నారు.

## కాళేశ్వరం, మిషన్ భగీరథలో వేల కోట్ల అవినీతి



బీఆర్ఎస్ పేరుతో కేసీఆర్ నాటకాలాడుతున్నాడని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి విమర్శించారు. దేశవ్యాప్తంగా లిక్కర్ దందా చేయడం కోసమే బీఆర్ఎస్ ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఎనిమిదేళ్లలో కేసీఆర్ చేసిందేమిలేదని.. ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. రాష్ట్రం ఏర్పడే నాటికి రూ. 60వేల కోట్ల మిగులు బడ్జెట్ ఉంటే.. ఎనిమిదేళ్లలో కేసీఆర్ 5 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ సొంతమని వివేక్ వెంకటస్వామి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.70వేల కోట్లు, మిషన్ భగీరథలో రూ.40 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. అవినీతిలో నెంబర్ వన్.. సీఎం కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని.. తెలంగాణ వ్యతిరేకులకు పెద్దపీట వేశారని మండిపడ్డారు. మూడెకరాల భూమి ఇస్తానని దళితులను సైతం మోసం చేశారని విమర్శించారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు కొల్లగొట్టాలని ప్రయత్నిస్తున్న కేసీఆర్ కు ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## ములాయం ఆరోగ్యంపై సీఎం కేసీఆర్ ఆరా

**హైదరాబాద్ :** సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎ ార్లమెంట్ సభ్యుడు ములాయం సింగ్ యాదవ్ ఇటీవల అ స్వస్థతకు గురైన విషయం తెలిసిందే. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్‌రావు సోమవారం ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ములాయం తనయుడు, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాద వ్‌కు సీఎం కేసీఆర్ స్వయంగా ఫోన్ చేశారు. అఖిలేశ్‌తో మా ట్లాడి ములాయం ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. దసరా పండుగ తర్వాత స్వయంగా వచ్చి కలుస్తానని ఈ సందర్భంగా అఖిలేశ్ యాదవ్‌కు సీఎం కేసీఆర్ తెలిపారు.

# దుర్గామాత పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్...

**(శుభ తెలంగాణ / హౌసింగ్ బోర్డ్ )** సోమవారం మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల ఇందిరానగర్ భవానీ యూత్ అసోసియేషన్ మరియు లక్ష్మీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకుని పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించిన ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ భేతి సుభాష్ రెడ్డి మరియు స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామా రావు , టీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, పూస రమేశ్, కుమార్, గణేశ్, విశ్వనాథ్, సురేష్, శ్రీనాథ్, ప్రవీణ్, మల్లేష్, శ్రీకాంత్, అజయ్, ప్రణయ్, జాని, మల్లికార్జున్, రామ్ మోహన్ రావ్, కృష్ణ మోహన్, రామిరెడ్డి, కోటి రెడ్డీ, రామ్మూర్తి, శ్రీనివాస్ రెడ్డి, వాసు, శ్రీనివాస రావు, త్రినాథ రావు, ఏ హెచ్ ఖాన్, నారాయణ రెడ్డి, కామేశ్వర రావు, ముత్యాలరావు, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# యూనియన్ రిజిస్ట్రేషన్ నెంబర్ పొందిన గట్స్ యూనియన్....

- మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ చేతుల మీదుగా రిజిస్ట్రేషన్ నెంబర్ ని అందుకున్న యూనియన్ సభ్యులు...




**(శుభ తెలంగాణ/ హౌసింగ్ బోర్డ్)** గట్స్ యూనియన్ రేజిస్ట్రేషన్ నెంబర్ పొందిన సందర్భంగా జిహెచ్ఎంసి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది.మరియు మౌలాలి హౌసింగ్ బోర్డు ఫేస్ 1 ఫేస్ 2 మూడు ఆటో అడ్డాలు గట్స్ యూనియన్ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోల్లూరి అంజన్న,గాడ్స్ యూనియన్ ప్రెసిడెంట్ రాంపల్లి మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేష్ దేశపాక,ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ గజేంద్ర రావు,బి ఎల్ నర్సింహా ఎండి గోరి,జీ. నర్సింహా,పి. రాజు,యాదగిరి ప్రవీణ్ ,కార్యదర్శి బి. బాలరాజ్,వి. మల్లికార్జున్,జీ. ఎల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు....

## హైదరాబాద్ లోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో శ్రీ వల్లభ గణపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలు.....



## దేవి నవరాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి....



**( శుభ తెలంగాణ/చర్లపల్లి)** చర్లపల్లి డివిజన్ లో నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నర్సింహులు తో కలిసి స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పోయిరా బతుకమ్మ.....



**(శుభ తెలంగాణ /కాప్రా)**ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ లో కాప్రా చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద ఘనంగా సదుల బతుకమ్మ వేడుకలు. నిర్వహించారు తీరోక్క పూలతో బతుకమ్మను అలంకరించి ఆడి పాడి భక్తితో చెరువులో నిమర్జనం చేసిన ఆడపడుచులు.....

# పానుగంటి బాబు ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

**మేడ్చల్ జిల్లా** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ కార్పొరేటర్ పానుగంటి బాబు ఆధ్వర్యంలో చంద్రపురి కాలనీ కమ్యూనిటీ హాల్ దగ్గర సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పానుగంటి బాబు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవడానికి ఆడవాళ్లకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తు ఇది మన అందరి పండుగని ఆటపాటలతో సంతోషంగా జరుపుకోవాలని తెలియజేశారు.కెసిఆర్ ఆదేశాల మేరకు బతుకమ్మ పండుగను ప్రతి ఊరు వాడ లో ఘనంగా జరుపుకుంటున్నారు అని నా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు జరపడం నాకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ గుప్తా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ తెరాస పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్,జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్,28వ డివిజన్ కార్పొరేటర్ నిహారిక గౌడ్,పలువురు కార్పొరేటర్లు,తెరాస నేతలు,నంగునూరు అశోక్ గుప్తా,ఎస్.ఐ అనిల్ ,స్వేచ్ఛా వేదిక సొసైటీ డైరెక్టర్ రాజు యాదవ్, సభ్యులు గణేశ్ చారీ, చరణ్,కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆడవారు, మగవారు, చిన్నపిల్లలు,పెద్దవారు అందరితో కలిసి తెరాస నాయకులు బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.

# తెలంగాణా ప్రజలకు అతి పెద్ద పండుగ, గొప్పదైన పండుగ బతుకమ్మ



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగకు మరింత ప్రాసిస్త్యం పెరిగింది.కేవలం తెలంగాణలో ఉండే ప్రజలు మాత్రమే కాదు ప్రపంచ నలుమూలల ఉండే తెలంగాణా ప్రవాసులు ప్రతీ ఒక్కరూ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నారు.ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అతి పెద్ద తెలుగు సంస్థగా పేరొందిన బతుకమ్మ వేడుకలను అగ్ర రాజ్యం అమెరికాలో కూడ ఇప్పుడు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

బతుకమ్మ పండుగను యావత్ ప్రపంచం చూసేలా, చర్చించుకునేలా , తెలంగాణా వాసులు, తెలుగు ప్రజలు గర్వపడేలా అద్భుతమైన ఆటపాటలతో ఆడపడుచులు కనుల విందు చేస్తున్నారు.అలాగే ఎంతో మంది కళాకారులు, కవులు, రచయితలకు ఆహ్వానం పలుకుతోంది.

బతుకమ్మని ఎంతో అందంగా ముస్తాబు చేసుకుని పూజలు చేస్తారు. ఇదంతా ఇలా ఉండగా వరంగల్ జిల్లా స్థానిక నెక్కొండ మండలం పనికర గ్రామానికి చెందిన బిలీదే.సింధుజ అమెరికా లోనీ ఓ ప్రాంతం నుంచైనా చికాగో , ఇలినాసో లోని బ్లూమింటన్ సిటీ నుండి స్వదేశానికి తెలంగాణ పండుగలలో అతి ముఖ్యమైన ఆడపడుచులు ఇష్టపడే బతుకమ్మ పండుగ వేడుకల్లో పాల్గొనుటకై సోమవారం రోజు తమ స్వగ్రామానికి విచ్చేసి గ్రామ సర్పంచ్ పింగిలి విజయ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో బతుకమ్మ వేడుకల్లో పాల్గొని తెలంగాణ ఆడపడుచుల బతుకమ్మ పండుగను తన స్వగ్రామంలో జరుపుకోవడం ఎంతో ఆనందకరమైన విషయమని తమ కళ్ళల్లో హర్షం వ్యక్తం చేసింది..

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



**కొడకండ్ల** జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామం లో గ్రామ సర్పంచ్ పద్మజ బ్రహ్మాచారి, ఉప సర్పంచ్ ఎలికట్టే సోమన్న, ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి, గ్రామం లోని ఆడపడుచులు తీరొక్క పువ్వు తోని బతుకమ్మను పేర్చి పిల్లలు పెదలు చెరువు దగ్గరకు వెళ్లి ఆటపాటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గౌరమ్మ తల్లి ని వేడుకుంటూ చెరువులో వదిలి అందరు కలిసి ఒక దగ్గరకు చేరి వారు తెచ్చిన ప్రసాదాన్ని ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందం ఏ వ్యక్తపరుస్తూ తమ తమ ఇళ్లలో కి బయలుదేరారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# అమెరికాలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు



చికాగోలో అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి,ఈసందర్భంగా తెలుగు మహిళలు సంప్రదాయబద్దంగా తీరొక్కపూలతో బతుకమ్మలను తయారుచేసి పూజలు చేశారు,అనంతరం బతుకమ్మ ఆట పాటలతో సంతోషంగా గడిపారు,ఈకార్యక్రమంలో తల్లాడ మండలం వెంగన్నపేటకు చెందిన కళ్యాణపు శ్రీనివాసరావు,కుటుంబ సభ్యులు కళ్యాణపు కృష్ణవేణి,చిన్నారి పూజిత దీత్య,మరియు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కు చెందిన పలువురు తెలుగువారు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేసీఆర్

- అధ్యక్షుడు కె.శివ నాయక్ ఆధ్వర్యంలో
- సీఎం కెసిఆర్ ధన్యవాద సభ..

**ఎల్బీనగర్ :** తుర్కయాంజల్ మున్సిపాలిటీ ఇంజాపుర్ కమాన్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రమావత్ కళ్యాణ్ నాయక్ సీఎం చిత్రపటాన్ని పాలాభిషేకం చేసి, తదనంతరం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న మా గిరిజన రిజర్వేషన్ ను ఇచ్చిన మాటకు కట్టుబడి..మాట తప్పకుండా దసరా కానుక గా 6 శాతం నుండి 10 శాతానికి రిజర్వేషన్ ను పెంచి తక్షణమే అమలు అయ్యేలా నోటికేషన్ జారీ చేసిన సందర్భంగా మా గిరిజన ప్రజల తరుపున మన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,గిరిజన ముద్దుబిడ్డ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక ధన్యవాదలు మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత మా గిరిజన జాతిని గుర్తించి తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి మా పాలన మేమే చేసుకునే అవకాశం కల్పించింది సీఎం కెసిఆర్ అనీ,వారికి మా గిరిజన జాతి రుణపడి ఉంటామని తెలిపినారు. అధ్యక్షులు వి. శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరం మధ్యలో బంజార భవన్ ను కట్టించిన వ్యక్తి కేసీఆర్ అని,అలాగే గిరిజన జాతి బిడ్డలము అందరం కలిసి మెలిసి ఉండాలని ఆకాక్షించారు,పార్టీల అతీతంగా పాల్గొన్న బంజార మిత్రులకు దన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్టీసెల్ అధ్యక్షుడు కొర్ర రమేష్ నాయక్,రంగారెడ్డి గిరిజనమోర్చఅధ్యక్షుడు డి.శ్రీనివాస్ నాయక్, జనరల్ సెక్రటరీ బిక్య నాయక్,ఉపఅధ్యక్షుడు కిషన్ నాయక్,ట్రెజరీ రాజ్ కుమార్ నాయక్,ముఖ్య సలాదారు కె.శ్రీనివాస్,కొర్ర రమేష్ నాయక్, రామవత్ రఘు,కిషన్ నాయక్, భాస్కర్ నాయక్, రామలింగం నాయక్, విజయ్ నాయక్, హజ్య నాయక్,మంగులాల్ నాయక్, వెంకటేశ్వర్లు నాయక్,సూర్య నాయక్ పాల్గొన్నారు.



# పిట్లం మండలంలో నీ పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు





కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు ఆడపడుచులు అంగరంగ వైభవంగా నిర్వహించారు పిట్లం గౌరారం రాంపూర్ చిన్న కొడప్ గల్ తదితర గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకను మహిళలు ఆడపడుచులు గునికపువ్వు తంగేడి పువ్వు బంతిపూలు గడ్డిపువ్వు వంటి పూలతో బతుకమ్మను అంగరంగ వైభవంగా పేర్చి ఆడపడుచులు ఆటపాటలతో బతుకమ్మను దైవ సమానంగా ఆడపడుచు లు పూజా కార్యక్రమాలు నైవేద్యాలు నిర్వహించి చెరువులో నిమజ్జనం చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ జన విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి పిట్లం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాంపూర్ గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి గౌరారం గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ చిన్న కొడ ప్గల్ సర్పంచ్ కవిత శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామా కమిటీలు గ్రామ పెద్దలు మహిళలు ఆడపడుచులు ఆయా గ్రామా ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## బతుకమ్మ పండగ ను పురస్కరించుకుని వాటర్ బాటిళ్లు పండ్లు పంపిణీ





కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని సోమవారం నాడు బతుకమ్మ పండుగ నో పురస్కరించుకుని పిట్లం మండల కేంద్రానికి చెందిన పత్తి సంతోష్ గుప్తా సారిక గుప్తాదంపతులు ఆడపడుచులకు చిన్నపిల్లలకు పెద్దలకు వాటర్ బాటిల్ పండ్లు చాక్లెట్లు వితరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ చాలా ప్రసిద్ధి అని బతుకమ్మను ఆడపడుచుగా కొలుస్తారని ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన పండుగ అని పూలు తెచ్చి బతుకమ్మ పేర్చి ఆటపాటలతో నైవేద్యాలు పూజ కార్యక్రమాన్ని నిర్వహించి చెరువులో నిమజ్జనం చేసేంతవరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారన బతుకమ్మ పండుగ సందర్భంగా వాటర్ బాటిల్లు పండ్లు చాక్లెట్లు పంపిణీ చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పిట్లం గ్రామ సర్పంచ్ జొన్న విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ కవిత విజయ్ పిట్లం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొడ్ల రాజు గుప్త మరియు శృతి గుప్త మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్ నాయకులు రహమతుల్లా షఫీ ఆడపడుచులు చిన్నపిల్లలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు వాటర్ బాటిల్ పండ్లు బిస్కెట్లు పంపిణీ





కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని సోమవారం నాడు బతుకమ్మ పండుగ సందర్భంగా పత్తి సంతోష్ గుప్తా సారిక గుప్త దంపతులు గడి హనుమాన్ మందిరం దగ్గర మహిళలకు చిన్నలకు పెద్దలకు వాటర్ బాటిల్లు పండ్లు బిస్కెట్లు చాక్లెట్స్ అందజేశారు అనంతరం ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయ్ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి పిట్లం గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు బొడ్ల రాజు గుప్త శృతి గుప్తా మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్ ఆడపడుచులు గ్రామ ప్రజలు చిన్నలు పెద్దలు పాల్గొన్నారు.

## రెడ్డి ఎవెన్యూ లో వైభవంగా బతుకమ్మ వేడుకలు

**కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్**



నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ రెడ్డి ఎవెన్యూ లో బతుకమ్మ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. మహిళలు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మను ముస్తాబు చేసి రామ రామ ఉయ్యాలో. అంటూ బతుకమ్మ పాటలు పాడుతు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడారు. వేడుకలకు కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తెలంగాణ నెల సంస్కృతి-సంప్రదయాలకి నెలవని స్పష్టం చేశారు. పూలతో గౌరమ్మను కొలిచి ఆడి-పాడే అడబిడ్డల తో ప్రతి ఇల్లు కళకళలాడుతుందన్నారు .ఇక ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని- అధైర్య పడకుండా అన్నింటా రాణించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో చిన్నారులు కొలాటాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో రెడ్డి ఎవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురునాథ్ సత్యనారాయణ, మురళి, ప్రకాష్, శ్రీలత, మహిళామణులు,తదితరులు పాల్గొన్నారు.

## చేతికి అందిన పంటను ధ్వంసం చెయ్యటం ఫారెస్ట్ అధికారుల నీచమైన పని



- పట్టాలిస్తామంటూనే పంట చేలను విధ్వంసం చేస్తారా?
- పంది పంపులలో సనప రాంబాబు మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన ఫారెస్టు అధికారులపై చర్య తీసుకోవాలి
- గౌని ఐలయ్య

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం పంది పంపుల గ్రామంలో సోమవారం రాత్రి ఫారెస్టు అధికారులు సనప రాంబాబుకు చెందిన 5 ఎకరాలలో చేతికొచ్చిన మొక్కజొన్న పైరును నేల మట్టం చేశారు, కెసిఆర్, ప్రభుత్వం ఒక వైపు పోడు భూములకు పట్టాలిస్తామని చెపుతుండగా గంగారం రేంజర్ చలపతి రావు,బీట్ ఆఫీసర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో పంటల విధ్వంసానికి పాల్పడటంలో ఆంతర్యమేమిటని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ప్రశ్నించారు. ఫారెస్టు వాళ్ళు ద్వంసం చేసిన రాంబాబు పంట చేనును సోమవారం పార్టీ కార్యకర్తలు, స్థానికులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ జిల్లా మంత్రి, కలెక్టర్, ఎమ్మార్వో , ఎంపీటీవో లు జిల్లా మండల స్థాయి సమావేశాలు జరిపి 3 నెలల్లో పోడు భూముల పటాల ప్రక్రియను పూర్తి చేస్తామని చెపుతున్నారని, అప్లికేషన్లు పెట్టిన భూములను సర్వే చేయటం కూడా జరుగుతుందని,యిలాంటి స్థితిలో ఎవరి ఆదేశాల మేరకు ఫారెస్టు వాళ్ళు పంటల విద్వంసానికి పాల్పడుతున్నారని ప్రశ్నించారు. నిన్న మేడారంలో చేతికొచ్చిన పత్తి పంటను ట్రాక్టర్లతో దున్నించారని, గత రాత్రి పంది పంపులలో చేతికొచ్చిన మొక్క జొన్న పంటను నాశనం చేశారని అన్నారు. నెల రోజులలో చేతికొచ్చే పంటను ద్వంసం చేసి ఆదివాసీల జీవనాన్ని చిన్నాభిన్నం చేయటం వలన ఫారెస్టు వాళ్ళు ఏం సాధించదలచు కొన్నారని ఆయన అన్నారు.రాంబాబు పట్టా హక్కు కోసం అప్లికేషన్ కూడా పెట్టుకొన్నాడని, రేపో మాపో సర్వే జరగబోయే సందర్భంలోనే ఫారెస్టు వాళ్ళు ఆయన పంటను ద్వంసం చేశారనిఅన్నారు.గత నెల రోజుల క్రితం ఈ గ్రామంలోనే ఇద్దరు ఆదివాసీ మహిళా రైతుల పంటచేలపై ఫారెస్ట్ వాళ్ళు కలుపు మందు కొట్టి నెల రోజుల పైరును చంపేశారని అన్నారు.ఆదివాసీల పంటల విధ్వంసం చేయటం దుర్మార్గమైన చర్య అని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.పారెస్టు వాళ్ళు ఆదివాసీల పంటల విద్వంసం చేస్తున్న దానిపై జిల్లామంత్రీ, ఎమ్మెల్యే , ఎంపీ, లు సమాదానం చెప్పాలన్నారు. పేరుకు పట్టాలిస్తామని చెపుతూ ఆదివాసీల పంట చేలపైకి ఫారెసు వాళ్లను ఉసి గొల్పుతున్నారా? ఇదేమి ద్వంద్వనీతి అని ఆయన విమర్శించారు. విద్వంసానికి పాల్పడ్డ ఫారెస్టు అధికారులపై చర్యలు తీసుకోవాలని, పోడు పట్టాల పక్రియ పూర్తయ్యే వరకు పంటల విధ్వంసానికి,పంటచేలలో కందకాలు తవ్వకానికి పాల్పడ కుండా ఫారెస్టు అధికారులకు ఆదేశలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోకాళ్ళ మురళీ క్రిష్ణ, జె.సీతారామయ్య,పూకె పద్మ,, ఎస్.కె.మదార్, జడసత్యనారాయణ, రామగిరి బిక్షం ,మాధం శెట్టి నాగేశ్వర రావు, మేకపోతుల నాగేశ్వరరావు, పూనెం లింగన్న బానోత్ నర్సింహ, పాయం సమ్మయ్య,రాంబాబు, అరెం కోటమ్మ, చింత ప్రసాద్, గంగారపు బిక్షం, తొగరు కొమరయ్య,మాలోత్ గంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు

బీ కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని రాంపూర్ గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు గ్రామ మహిళ ఆడపడుచులు అంగరంగ వైభవంగా నిర్వహించారు బతుకమ్మ పూలుతంగేడు పువ్వు గుణికపువ్వు బంతిపూలు వంటి రకరకాలు పూలను తీసుకొచ్చి బతుకమ్మను చూడముచ్చటగా పేర్చి ఆటపాటలతో సంబరాలలో సంతోషాన్నింపుకొని ఆకాశం అంటే విధంగా ఘనంగా నిర్వహించారు తెలంగాణలో బతుకమ్మ పండుగ ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన పండుగగా బతుకమ్మను ఆడపడుచు గా అధికారికంగా ప్రభుత్వం జరిపేటటువంటి పండగ పూజా కార్యక్రమాలు నైవేద్యాలు సమర్పించి అమ్మవారికి చెరులో నిమజ్జనం చేస్తారని వారు అన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో పిట్లం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాంపూర్ గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి మరియు గ్రామ ప్రజలు మహిళా ఆడపడుచు లు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే...



**కుత్బుల్లాపూర్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో రూ.1.20 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ ను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి మరియు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ నిర్వహణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలు చదును చేసి, విద్యుద్దీపాల ఏర్పాటు తదితర మౌలిక వసతులను కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయానికి 11 తులాల వెండి వితరణ




కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో గల అమ్మవారికి వెండి తొడుగు వేయించడానికి తమ వంతు సహాయంగా కంబపూర్ గ్రామానికి చెందిన సంగప్ప వైస్ చైర్మన్ 11 తులాల వెండిశ్రీ మధుసూదనానంద స్వామి వారి చేతుల మీదుగా అయ్యప్ప ఆలయ కమిటీకి అందజేశారు వితరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ భగవంతుని పట్ల కృత నిశ్చయంతో విశ్వాసంతో ప్రేమతో ప్రజలందరినీ చల్లగా చూడాలని భగవంతుని ప్రార్థించారు అనంతరం ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ పూజారి ఆలయ కమిటీ సభ్యులు బత్తిని జగదీష్ మంచి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ ప్రోత్సాహం

జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామం లో మొదటి బహుమతి ప్రకటిచడం జరిగింది, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది,రైతన్న ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలోదేశగాని కుమారస్వామి, ఉపాధ్యక్షుడు లకుపతి, లు ద్వితీయ తృతీయ బహుమతులు బహూకరించారు, ద్వితీయ బహుమతి గా 1016రు" దేశబోయిన శోభ , దూదిగామ యాదమ్మ తృతీయ బహుమతిగా 516రు అందిచడం జరిగింది,ఈ కార్యక్రమం లో రైతన్న ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ పాలుగోన్నారు ,

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com